కర్నూలు | నంద్యాల
వార్త
14 మే 2025 బుధవారం పేజీలు 4

## రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, మే 13, ప్రభాతవార్త:** ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ఎంతో అసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి భరత్ పేర్కొన్నారు. మంగళగిరిలోని ఏపీ ఐఐసి కార్యాలయంలో అన్ని జిల్లాల జిఎంలతో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో పరిశ్రమల శాఖ కమిషనర్ ఏపీఐఐసి ఎండి అభిషిక్త్ కిశోర్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లాల్లో వున్న పెండింగ్‌లో పెండింగ్ ప్రాజెక్టులు, పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న కంపెనీలకు సంబందించిన అనుమతుల వివరాలను అరాతీశారు. గత ఎస్ఐపిబి సమావేశాల్లో అమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. అనంతరం టీజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పారి శ్రామిక వేత్తలు ఏ జిల్లాలో పరిశ్రమలు పెడుతున్నారో అక్కడి అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందన్నారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి సమస్య ఉండకూడదన్నారు. రాష్ట్రాభివృద్ధిలో అధికారులు భాగస్వామ్యం అవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటులో జిల్లాస్థాయిలో జిఎంల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్క అధికారి బాధ్యతగా పనిచేయాలని మంత్రి టీజీ అదేశించారు.

## క్రమశిక్షణతో కూడిన సాధన అవసరం



**కర్నూలు హాస్పిటల్, మే 13, ప్రభాతవార్త:** క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన సాధన చేస్తేనే తాము అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని బి క్యాంపులో ఉన్న శ్రీలక్ష్మీ టీజీ వెంకటేష్ కళ్యాణమండపంలో జిల్లా ఉషు సంఘం అధ్యక్షులు డా.శంకర్‌శర్మ అధ్వర్యంమలో రాష్ట్రస్థాయి 10వ సబ్ జూనియర్, 11వ జూనియర్, సీనియర్ పోటీలను క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆదివిష్ణు నరసింహారావు, జిల్లా ఒలంపిక్ సంఘం సిఈఓ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. ఈసందర ్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉషు లాంటి మార్షల్ అర్ట్స్‌ను నేర్చుకుంటే ఆపద సమయాల్లో తమను తాము కాపాడుకోవడంతో పాటు ఇతరులను రక్షించేందుకు ఈక్రీడ దోహదపడుతుందన్నారు. క్రీడాకారులు సంక్షేమం కోసం టీజీవి సంస్థలు ఎల్లప్పుడు ముందుంటుంది అన్నారు. క్రీడాకారులు స్ఫూర్తిని ప్రదర్శించి పోటీలలో విజేతలుగా నిలవాలని అకాంక్షించారు. అనంతరం జిల్లా ఉషు సంఘం అధ్యక్షులు డా.శంకర్ శర్మ మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహాభావాన్ని అలవర ్చకోని గెలుపోటములను సమానంగా స్వీకరించి పోటీల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ఉషు సంఘం అధ్యక్ష కార ్యదర్శులు ఆదివిష్ణు, నరసింహారావు మాట్లాడుతూ 11 జిల్లాల నుండి 250 మంది క్రీడాకారులు పోటీల్లో పాలొ ్గనడం శుభపరిణామం అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు వివిధ రాష్ట్రాల్లో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరుపున పాలొ ్గంటారన్నారు.

# వ్యవసాయరంగంలో డ్రోన్ టెక్నాలజీతో.. విప్లవాత్మక మార్పులు

**- 2లక్షల ఎకరాల భూములు సాగులోనికి తెచ్చేందుకు రైతులను ప్రోత్సహించండి : జిల్లా కలెక్టరు**

**డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్ వినియోగంపై గ్రూప్ కన్వీనర్, కో కన్వీనర్, అధికారులు, ఎఫ్‌పిఓలకు నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో కలెక్టరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.**




**నంద్యాల, మే 13, ప్రభాతవార్త ప్రతినిధి** ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీక్రిష్ణ, ఎల్‌డిఎం రవీందర్‌కుమార్, ఆర్‌ఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్టు డా.రామక్రిష్ణారావు, నాబార్డు డిడిఎం, డ్రోన్ నిర్వాహకులు చైతన్య, రైతులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ కిసాన్ డ్రోన్స్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో రైతులకు మెరుగైన ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశము ఉంటుందన్నారు. రైతు గ్రూపులకు కూడ డ్రోన్స్ ఇవ్వడం జరిగిందని, జిల్లాలో ఇప్పటివరకు 40డ్రోన్స్ వరకు వినియోగిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అందు బాటులోనికి రానున్న అధునాతన సాంకేతికతను రైతులు అంది పుచ్చుకోవాలన్నారు. డ్రోగో కృషి 3ప్రో అనే డ్రోన్ సుమారు రూ.9.8లక్షల వ్యయమవుతుందన్నారు. అందులో 80శాతం సబ్సిడీ అందిస్తారన్నారు. ఈ డ్రోన్‌లో ఆటోమేటిక్, మాన్యువల్ పద్దతి ద్వారా వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఆటోమేటిక్ విధానం ద్వారా రైతుల దగ్గర ఉన్న ఎఫ్‌ఎంబి కాపీలో ఉన్న రేఖాంశం, అక్షాంశం వివరాలను డ్రోన్‌లో నమోదు చేస్తే మనిషి అవసరం లేకుండ పొలం మొత్తం స్ప్రే చేసే అవకాశముంటుందన్నారు. అదే విధంగా మాన్యువల్ పద్దతిలో రిమోట్ కంట్రోలు ద్వారా పొలం గట్టుమీద నిలబడి ఆపరేట్‌చేసే అవకాశముంటుందని కలెక్టరు తెలిపారు. ఈడ్రోన్‌లో ఉన్న సెన్సార్ ద్వారా గట్టు ఎత్తుల పల్లాలు, విద్యుత్‌తీగెలు గుర్తించి స్ప్రే చేసే అవకాశముంటుందన్నారు. ఇందులో 5సెట్ల పునర్వినియోగించే బ్యాటరీలు ఉంటాయని, ఒక సెట్ బ్యాటరీ ద్వారా నాలుగుఎకరాలు, మొత్తం 5సెట్ల బ్యాటరీల ద్వారా 20ఎకరాల వరకు స్ప్రేచేసే అవకాశము ఉంటుందన్నారు. ఈ బ్యాటరీలు రీచార్జ్ చేయడానికి 40నిమిషాలు సమయం పట్టే అవకాశముందన్నారు. నానో యూరియా వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పొలాల్లో మోతాదుకు మించి రసాయనాలు వాడటం ద్వారా మెక్రో న్యూటియంట్స్ తగ్గి భూమి నిస్సారవంతం అవుతుందన్నారు. భూమి కార్బన్ కంటెంట్ మూడుశాతం కంటె తక్కువగా ఉందని. .. భూమి సారాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు తెలిపారు. పంటలకు అవసరం ఉన్నా లేకున్నా తడి ఇవ్వడం ద్వారా సూక్ష్మపోషకాలు తగ్గి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. వీటి నివారణ కోసం డ్రోన్స్ సరైన పరిష్కారమన్నారు. జిల్లాలో సుమారు 2లక్షల ఎకరాల వరకు ఒకే పంట వేసి పొలాలను బీడు భూములుగా ఉంచకుండ వాటిలో వ్యవసాయ, ఉద్యానవన పంటలైన నువ్వులు, బ్లాక్‌గ్రామ్, సోయా, కొర్ర, తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. డ్రోన్స్‌కు పొలాల దగ్గర చార్జింగ్ పెట్టుకునే అవకాశంతో పాటు డ్రోన్స్ ట్యాంకు సామర్థ్యాన్ని పెంచేలా చూడాలని డ్రోగో నిర్వాహకులను కలెక్టరు కోరారు. అదే విధంగా ఈ డ్రోన్‌లో ఎటువంటి సాంకేతిక సాయం అవసరమైనా టోల్‌ఫ్రీనెం. 9294892948 సంప్రదించాలనా ్నరు. నంద్యాల పట్టణం కోవెలకుంట్ల రోడ్‌లో ఉన్న డ్రోన్ సర్వీసు సెంటర్ షాపునెం.14,15ఆర్‌ఆర్ రెస్టారెంట్ దగ్గర, రైతునగర్‌లో ఉన్న సర్వీస్‌సెంటర్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకు ముందు జిల్లా వ్యవసాయ అధికారి, నాబార్డు డిడిఎం, ఎల్‌డిఎం, డ్రోన్‌సంస్థ నిర్వాహకులు కిసాన్‌డ్రోన్స్ సాంకేతిక వినియోగం, ఉపయోగాలు, బ్యాంకు రుణం, తదితర అంశాలపై వ్యవసాయ అధికారులు, రైతులకు అవగాహన కల్పించారు.

## గుండెపోటుతో వైకాపా నాయకుడు మృతి..



**చిన్నభూంపల్లి(కోసిగి), మే 13, ప్రభాతవార్త :** కోసిగి మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు గంగిఉసేని (45) మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందాడు. చిన్నభూంపల్లి గ్రామానికి గతంలో సర్పంచ్‌గా పనిచేసి ఉసేని వైకాపాలో కొనసాగుతూనే ఎంఎల్ఎ బాలనాగి రెడ్డికి అనుచరుడిగా ఉంటూ వైకాపా కార్యక లాపాలు కొనసాగించేవాడు. కాగా ప్రస్తుతం తన తమ్ముడి చిన్న ఉసేనిని గ్రామ సర్పంచ్‌గా గెలిపించుకుని గ్రామాభివృద్ధిక ి సహకారం అందించేవాడని గ్రామ స్తులు తెలుపుతున్నారు. మంగళవారం ఉదయం కోసిగికి వచ్చి పని ముగించుకుని తిరిగి తన స్వగ్రామానికి వెళ్లి మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత ఇంటి బయటక వస్తూండగా ఒక్కసారి గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు.. దీంతో గమనించిన కుటుంబీకులు వైద్యం కోసంతీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు..

**ఎంఎల్ఎ సంతాపం:** చిన్నభూంపల్లి గ్రామ వైకాపా నాయకులు గంగి ఉసేని గుండెపోటులో మృతి చెందడంతో మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగి రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్నివ్యక్తం చేసారు.. అలాగే మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు ప్రదీప్‌రెడ్డిలు ఉసేని మృతి పట్ల తమ సంతాపాన్ని ప్రకటించారు..గంగి ఉసేని పార్టీలో చురుకుగా పనిచేసేవాడని ఎంతో నమ్మకంగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవాడని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తెలిపారు..

## ఎస్టిమేట్స్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, మే 13, ప్రభాతవార్త:** విజయవాడలోని మంగళవారం రాష్ట్రస్థాయి అంచనాల కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ వెగుల జోగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, అంచనాల కమిటీ సభ్యురాలు భూమా అఖీల ప్రియ పాల్గొన్నారు. ఈసందర ్భంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పలు ప్రణాళికలు అంచనాలపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థిక అంశాలతో పాటు బడ్జెట్ తదితర అంశాలను ఎస్టీమేట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు చర్చించారు. ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పలు కీలక అంశాలను కమిటీలో చర్చించారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవుడి.. రథోత్సవం..!

- రథాన్ని లాగేందుకు భక్తుల పోటీ
- శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రత్యేక పూజలు
- రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- భారీగా తరలివచ్చిన భక్తులు



**గడివేముల, మే13, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో మంగళారంనాడు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి రథోత్సవ కార్యక్మమం అశేష జనవాహిని మధ్య కన్నుల పండువగా జరిగింది. వైశాఖమాసం బహుళ పాడ్యమి రోజున భూదేవి, శ్రీదేవిసమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి రథంపై కొలువు ఉంచి అర్చకులు విశేష పూజలు నిర్వహించి రథోత్సవం కార్యక్రమం మొదలుపెట్టారు. పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీదేవిభూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు చేశరు. మేళతాళాల నడుమ డప్పు చప్పులతో భాజా భజంత్రీల నడుమ భక్తుల కోలాటం కార్యక్రమంతో పాటుగా రథోత్సవ కార్యక్రమం సాగింది. రథోత్సవంలో భక్తులు భారీగా పాల్గొని రథాన్ని లాగడానికి ముందుకు వచ్చారు. రథం ముందుకు సాగుతున్న సమయంలో జై చెన్నకేశవ, జైజై చెన్నకేశవ అంటూ స్వామి నామాలతో వెంకటేశ్వర స్వామి గోవిందా... గోవిందా నామ స్మరణలతో పురవీధులు మార్మోగాయి. రథం ముందుకు సాగినంతసేపు భక్తులు భక్తి పారవశ్యంతో మునిగిపోయారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని రథచక్రాల వద్ద టెంకాయలను కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవంకు ముందు వేద పండితులు యజ్ఞ యాగాదులు హోమాలు నిర్వహించారు. అలాగే మహిళలచే ప్రత్యేకంగా కోలాటం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గడివేముల ఎస్ఐ సి.సి.నగార్జునరెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, ఆలయ ఈవో రామలింగారెడ్డి, మండల తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, దేశం నరేంద్రారెడ్డి, దేశం రమణారెడ్డి, సిబ్బంది రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా పదవులు పొందిన వారిని అభినందించిన మంత్రి బిసి



**నంద్యాల, మే 13, ప్రభాతవార్త ప్రతినిధి** సచివాలయంలోని రోడ్లు భవనాలశాఖ కార్యాలయంలో నూతనంగా నామినేటెడ్ పదవులు పొందిన వారిని మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి అభినందించారు. ఎపి ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ డా.జెడ్.శివప్రసాద్, ఎపి ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటిసుబ్బరాయుడును మంత్రి బిసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని మరోసారి రుజువైందని బిసి.జనార్ధనరెడ్డి అన్నారు. పదవులు పొందిన ఇరువురునేతలు వచ్చిన అవకాశాగలను సద్వినియోగం చేసుకుని పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరుతేవాలని ఆయన ఆకాంక్షించారు.

## తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు: జిల్లా కలెక్టర్

: వార్తా కథనాలపై వెంటనే స్పందించాలి
: ప్రతి రోజు ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు సమీక్ష చేసుకోవాలి



**కర్నూలు, మే 13, ప్రభాతవార్త :** జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో తాగునీటి సరఫరా అంశంపై ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు,మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి ఇది కీలకమైన సమయం అని, జూలై మాసం వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పత్రికల్లో తాగునీటి సమస్యలకు సంబంధించి వచ్చే కథనాల పై వెంటనే స్పందించి, వాటిని పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి రోజు ఆర్డీవో లు, ఎంపిడిఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, ఈవో పీఆర్డీ లు సమీక్ష చేసుకోవాలన్నారు..రక్షిత మంచినీటి పథకాలు, ట్యాంకులు, ఫిల్టర్లు, పంపిణీ వ్యవస్థ సరిగా ఉందో లేదో చూసుకోవాలన్నారు.. పంచాయతీ,మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులను వినియోగించుకుని అవసరమైన వాటికి వెంటనే మరమ్మతులు చేయాలన్నారు..ఇంకా నిధులు అవసరం అయితే ప్రభుత్వానికి రాయాలని అధికారులకు సూచించారు. ఆలూరు, ఆస్పరి, తుగ్గలి, మంత్రాలయం, గోనెగండ్ల, కౌతాళం, ఎమ్మిగనూరు, నందవరం, కోసిగి, హొళగుంద తదితర మండలాల్లో తాగునీటి ఇబ్బందులపై వచ్చిన కథనాల గురించి అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాల్లోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులను పరిష్కరించారా అని ఎంపిడిఓ లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లను ప్రశ్నించారు..ఆయా మండలాల్లో తీసుకున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.. సబ్ కలెక్టర్, ఆర్డీవోల తో మాట్లాడుతూ ఆయా డివిజన్ లలో నీటి సమస్యలపై ప్రతి రోజు సంబంధిత అధికారులతో సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. వార్తా కథనాలు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చే ఫోన్ కాల్స్ పై వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు..అవసరమైన చోట నీటిని ట్రాన్స్పోర్టేషన్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పట్టణ ప్రాంతాలలో నీటి సమస్య గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను అడిగి తెలుసుకున్నారు.. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. కర్నూలు లో ఎస్ ఎస్ ట్యాంక్, సుంకేసుల రిజర్వాయర్ లో పూర్తి సామర్థంతో నీటి నిల్వ ఉండడం వల్ల తాగునీటికి ఇబ్బంది లేదని మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు వివరించారు.. అలాగే ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు లో కూడా నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయా పట్టణాల మున్సిపల్ కమిషనర్ లు వివరించారు. గాజులదిన్నె రిజర్వాయర్, ఎల్ ఎల్ సి ల గురించి ఇరిగేషన్ ఎస్ ఈని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు,ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకేసులో నారాయణ అరెస్ట్

**ఆలూరు రూరల్, మే 13, ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్యకేసులో చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామానికి చెందిన పచ్చారపల్లి నారాయణను మంగళవారం గ్రామంలోని ఆయన ఇంటి వద్ద అదుపులోనికి తీసుకుని అరెస్టుచేశామని పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పి, దర్యాప్తు అధికారి జి.హుసేన్‌పీరా మాటా ్లడుతూ చిప ్పగిరి-గుంతకల్ శివారులో జరిగిన లక్ష్మీనారాయణ హత్యకేసులో పాల్గొన్న ముగ్గురు ముద్దాయిలు రాజేష్, గౌసియా, సౌభాగ్యలను ఇదివరకే అరెస్టు చేశామన్నారు. అరెస్టు చేసిన వారిని పోలీసు కస్టడికీ తీసుకుని విచారించగా గుమ్మనూరు గ్రామానికి చెందిన పచ్చారపల్లెనారాయణ అలియాస్ గుమ్మనూరు నారాయణ అనే వ్యక్తికి ఈ హత్య కేసులో సంబంధం ఉన్నట్లు తేలిందన్నారు. మృతుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ, గుమ్మనూరు నారాయణకు రైల్వేకాంట్రాక్టు కమీషన్ల విషయంలో ఎస్‌సి ఎస్‌టి కేసులు పెట్టిస్తానని మృతుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ బెదిరించిన విషయంలో పచ్చారపల్లినారాయణ కక్షపెంచుకుని అడు ్డ తప్పించాలని నిర్ణయించుకున్నారన్నారు. ఈ క్రమంలో ముద్దాయి పచ్చారపల్లినారాయణకు పరిచయం ఉన్న గౌసియా, పెద్దన్న, రాజేష్‌లకు మృతుడు లక్ష్మీనారాయణ భూవివాదాలు, ఇతర విషయాల్లో మనస్పర్ధలు ఉండటంతో అందరు కలిసి హత్యచేయాలని కుట్ర చేసి ముందుగా పచ్చారపల్లినారాయణ టిప్పర్ కొనడానికి రూ. 2ల క్షలు ఇచ్చారన్నారు. హత్య జరిగిన తర్వాత పారిపోవడానికి మరో రూ.లక్ష ఇచ్చారన్నారు. దర్యాప్తులో సాంకేతికంగా అన్ని విషయాలు నిర్ధారించుకుని ముద్దాయి పచ్చారపల్లి నారాయణను అరెస్టు చేశామన్నారు. విచారణలో ముద్దాయి తను చేసిన నేరాన్ని అంగీకరించారన్నారు. ముద్దాయి నుంచి రెండుసెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఎఎస్పి హుసేన్‌పీరా తెలిపారు. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరురుచగా జడ్జి రిమాండుకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ రవిశంకర్‌రెడ్డి, హోళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్, చిప్పగిరి ఎస్ఐ. తదితరులు పాల్గొన్నారు.



## నిలిచిన రాకపోకలు..!

**- రోడ్డుకు అడ్డంగా విరిగిపడిన భారీ వృక్షాలు**
**- శిరివెళ్ల-చిన్నకంబళూరు మెట్ట వరకు రాకపోకలకు అంతరాయం**
**- ఇబ్బందులు పడిన ప్రయాణికులు**



**రుద్రవరం రూరల్, మే13, ప్రభాతవార్త;** నిత్యం రద్దీగా ఉన్న ఆర్‌అండ్‌బి రహదారి. ఆటోలు, బస్సులు, ద్విచక్రవాహనాలు సైతం రాత్రిపగలు తేడా లేకుండా తిరుగుతుంటాయి. ఉన్నట్లుండి మంగళవారం తెల్లవారుజామున వీచిన పెనుగాలులు, కురిసిన వర్షానికి భారీ వృక్షాలు సైతం విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. వీటిని తొలగించి రోడ్డుకు అడ్డుగా పడిన వృక్షాలను సైతం పక్కకు నెట్టాల్సిన ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోలేదు. దీంతో వాహనదారులు అటువైపు ప్రయాణాలు సాగించలేకపోయారు. అటు రుద్రవరం నుంచి శిరివెళ్ల మీదుగా నంద్యాలకు వెళ్లాలన్నా ఈ రహదారిగుండా వెళ్లాల్సిందే. రోడ్డుకు అడ్డుగా భారీ వృక్షాలు పడి ఉండడంతో ఎటూ ప్రయాణించలేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఇదే అదునుగా భావించిన ఆటో డ్రైవర్లు రూ.20 తీసుకునే బస్సు చార్జీకి రూ.50 వసూలు చేసి ప్రయాణికులను ముక్కు పిండి వసూలు చేశారు. ఉదయం నుంచి కనీసం 20 సింగిల్స్ తిరగాల్సిన బస్సులు రాత్రివరకు ఎటువంటి రాకపోకలు జరగలేదు. దీంతో నంద్యాలలో ఉన్న ప్రజలు అక్కడే ఉండాల్సి వచ్చిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి వెంట పడి ఉన్న చెట్లను తొలగించి యదావిధిగా బస్సులు నడపాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. స్పందించిన సీఐ దస్తగిరిబాబు రోడ్డుకు అడ్డుగా ఉన్న వృక్షాలను తొలగించే పనులను చేపట్టారు.

# రేషన్ కోత పెడుతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి

**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:**
గ్రామాలలో రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఇస్తున్న రేషన్‌లో మూడు కిలోలు కోత పెడుతన్నారని ఇది ఏమని ప్రశ్నిస్తే సరి అయిన సమాదానం ఇవ్వడం లేదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని శాతనకోట సర్పంచ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి.మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఎం.పి.పి.మాట్లాడుతు పొదుపు లక్ష్మి గ్రూపుల నుండి ఋణాలు ఇప్పించినందుకు బ్యాంక్ మిత్ర వారు ఇష్టాన సారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు నాదృష్టికి వచ్చిందని దీనిపై చర్యల తీసుకోవాలని ఏపిఓ న ఆదేశించారు. యం.పి.డి.ఓ. మాట్లాడుతు సూర్యఘర్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని సూర్యఘర్ పథకం వలన రూ.2లక్షలకు రూ.75 వేలు సబ్సిడి వస్తుందన్నారు. అనంతరం గ్రంధాలయ నిర్వహాణాధికారి మురళీధర్ మాట్లాడుతు చాల సంవత్సరాలుగా మండలంలో గ్రామల నండి రావలసిన గ్రంధాలయ సెస్ రావడంలేదని దాదాపు రూ. 6 లక్షల వరకు సెస్ గ్రంధాలయానికి రావలసి ఉందని దీనిపై సంభంధిత అధికారులు సెస్ చెల్లించేదుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు దీనిపై స్పంధించిన మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యంశర్మ ఈఓఆర్డీలతో చర్చించి సెస్ చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ శాఖలలో నెలకొన్న సమస్యలను సర్పంచులు, ఎం.పి.టి.సి.లు అధికారులక వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.శ్రీనువాసుల, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



## అదుపుతప్పి కారు బోల్తా పడి ఒకరు మృతి



**ఎమ్మిగనూరు రూరల్ మే 13 ప్రభాతవార్త :** అదుపుతప్పి కారు బోల్తా ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండల పరిధిలోని బన వాసి ఫారం దగ్గర రాత్రి పదిన్నర గంటల సమయంలో ఆదోని నుండి ఎమ్మిగనూరుకు వస్తుండగా టైరు పంచర్ అయి అదుపుతప్పి కారు బోల్తా పడి ఒకరు మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి అమన్ ఆలీగా గుర్తించారు. పోలీసులు మృతి చెందిన వ్యక్తిని ఎమ్మిగనూరు ప్రభుత్వ తరలించి పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. మృతి చెందిన వ్యక్తి అమాన్ ఆలీ 24 సంవత్సరాలు ముబారక్ హైబ్రిడ్ సీడ్స్ షేక్షావలి కుమారుడు మృతి చెందిన కుమారుని తెలుసుకొని తల్లిదండ్రులు,బంధువులు శోక సంద్రంలో మునిగి కన్నీరు మున్నీరయ్యారు.

## కులుమాలలో గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి





**గోనెగండ్ల,మే,13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కులుమాల గ్రామంలో మంగళవారం ఉపాధి పనులు చేస్తు ఉపాధి కూలీ ఏసన్న (35) గుండె పోటుతో మృతి చెందాడు.ఉపాధి పనులకు ప్రతి రోజు ఏసన్న హాజరయ్యేవాడు.మృతునికి భార్య సువార్తమ్మ,ఇద్దరు కుమారులు ఉన్నారు.అయితే భార్య సువార్తమ్మ వికలాంగురాలు, మృతుడు ఏసన్న నే ఇంటికి జీవనాధారం ఇంటి జీవానాధారం పోవడంతో ఆ కుటుంబం వీదిన పడిపోయిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఏసన్న ప్రతి రోజు మాదిరే మంగళవారం ఉదయం కాలువ లో పిచ్చి మొక్కల తొలింగిపు పనులకు హాజరయ్యాడు. పనులు చేస్తు ఉహించని విధంగా కింద పడిపోయాడు.దిన్ని గమనించిన తోటి కూలీలు ఏసన్న దగ్గరకు వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఎపీవో మహ్మద్‌బాషా కులుమాలకు వెళ్లి సంఘటన కు సంబంధించిన విషయాలను తెలుసుకొని మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు ఉపాధి కూలీలు కోరుతున్నారు.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో అకస్మిక తనిఖీ



**ఉయ్యాలవాడ, మే 13, ప్రభాతవార్తః**
ఉయ్యాలవాడ మండల పరిధిలో గల ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమా మహేశ్వర్‌రావు సందర్శించారు. ఈసందర బ్ంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కువశాతం ఎండలు ఉండడంవల్ల ఎక్కువగా వడదెబ్బలు తగిలి ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రాధమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చేవారికి సరైన చికిత్స అందించాలని ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారి వెంకటసుబ్బయ్యకు తెలపడం జరిగింది. ఆసుపత్రికి వచ్చే రోగులను వైద్యసిబ్బంది కోపపడకుండా వారికి ప్రేమతో చికిత్సలు అందించాలని ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల రికార్డులను ఆయన పరిశీలించారు. మంగళవారం ఆసుపత్రిలో రెండవ వైద్యాధికారిగా ఫిరోజ్ బాధ్యతలు చేపట్టారు. ఆసుపత్రి సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్ దస్తగిరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12న మూడు లక్షల గృహ ప్రవేశాలకు సన్నంధ్ధం

**గోనెగండ్ల,మే,13,ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జూన్ 12వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల గృహప్రవేశాల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లోని ఎంపీడీవో సమావేశ భవనం నందు సచివాలయం ఉద్యోగులతో ఇంటి నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.గత ప్రభుత్వంలో మండలంలోని ఏ గ్రామానికి ఎన్ని గృహాలు మంజూరు అయ్యారు.అందులో ఎన్ని పూర్తి అయ్యాయని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని ఆయన సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12 నాటికి కర్నూలు జిల్లాలో 11706 గృహాలు పూర్తి చేయాలని ప్రభుత్వ టార్గెట్ ఇచ్చిందన్నారు.అందులో బాగంగా జిల్లాలో 6331 గృహాలు పూర్తి కాగా 5375 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉందన్నారు.అందులో బాగంగా గోనెగండ్లకు 404 గృహాలు పూర్తి చేయాలని టార్గెట్ ఇవ్వడం జరగిందని తెలిపారు.ఇప్పటి వరకు కొత్తగా అదనపు నిధులు విడుదల అయిన తరువాత ఈ ప్రాంతంలో 2355 గృహాలు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నారు.వారికి ప్రభుత్వం అదనంగా ఇచ్చే నిధులను ఇచ్చిందని ఆయన తెలిపారు.గతంలో గోనెగండ్ల మండలంకు 1176 గృహాలు మంజూరు అయ్యాయని తెలిపారు.మిగతవి పలు రకాల స్టేజిల దగ్గర నిలిచిపోయాయని తెలిపారు.ఇళ్లు మంజూరైన లబ్ధిదారునికి ప్రభుత్వ నిర్మాణం కోసం రూ.1.80 లక్షలు మంజూరు అయ్యేయని అయితే ఆ పాత బిల్లుతో పాటు ఆదనంగా బీసీ,ఎస్సీలకు మరో రూ.50 వేలు,ఎస్టీలకు రూ.75వేలు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే మండలంలో 139 మంది లబ్ధిదారులు అదనపు బిల్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు.కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని మండల హౌసింగ్ సిబ్బందిని పీడీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి,హౌసింగ్ డీఈ ప్రసాద్,గోనెగండ్ల హౌసింగ్ ఏఈ షేక్షావలి,సిబ్బంది పాల్గొన్నారు.

## రెవిన్యూ సహాయకుడు మృతి



**బనగానపల్లె, మే 13, ప్రభాతవార్తః** పట్టణంలోని గ్రామ రెవిన్యూ సహాయకుడు మస్తాన్‌వలి అనారోగ్యం వల్ల మరణించడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తలారి సుబ్రమణ్యం, గ్రామరెవిన్యూ సహాయకులు తలారి గోపాలుడు, తలారి చెన్నప్ప, తలారి మల్లేశ్వరుడు, తలారి సుధాకర్, తలారి మధు, ప్రసాద్, సుబ్బలక్ష్మమ్మలు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గ్రామ రెవిన్యూ సంఘం తరుపున రూ.5 వేలు గ్రామ రెవిన్యూసహాయకుల సంఘం అధ్యక్షుడు తలారి సుబ్రమణ్యం చేతులమీదుగా మస్తాన్‌వలి కుటుంబానికి అందజేశారు.

## వెల్దుర్తిలో నేడు మండల సర్వసభ్య సమావేశం

**వెల్దుర్తి,మే13,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం సమావేశ భవనంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి దేశాయి లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ సుహాసినమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని వివిధ శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష ఉంటుందని ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

## ఘనంగా విగ్రహాలకు పూజలు



**రుద్రవరం రూరల్, మే13, ప్రభాతవార్త;** మండలంలోని ఎల్లావత్తుల గ్రామంలో 25 రోజుల పండగ సందర్భంగా మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాలకు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. గత నెల 18వ తేదీన గ్రామంలో శ్రీ పోలేరమ్మ, పుట్టాలమ్మ, పెద్దమ్మ, శ్రీలక్ష్మీ నరసింహ, శ్రీ చెన్నకేశవ, శ్రీ నాగలింగేశ్వరస్వామివార్ల నూతన విగ్రహాలను ఏర్పాటు చేశారు. దీనికి అనుగుణంగా 25 రోజుల సందర్భంగా



ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ విగ్రహాలకు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఎల్లావత్తుల గ్రామం నుంచే గాకుండా శ్రీరంగాపురం, కోట కొండ, నంద్యాల, ఆళ్లగడ్డ, శిరివెళ్ల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## వాటర్ సిబ్బంది వేతనాలను పెంచాలని డిపివోకు వినతి



**కోడుమూరు,మే 13, ప్రభాతవార్త :** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీలో గత 25 ఏళ్లుగా పనిచేస్తున్న వాటర్ మెన్,ఎలక్ట్రీషన్ సిబ్బందికి వేతనాలను పెంచాలని కోరుతూ మంగళవారం జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేశారు. ప్రజలకు తాగు నీటిని అందించడంలో తామంతా 24 గంటల పాటు సేవలు చేస్తూ సేవలందిస్తున్న తమకు మాత్రం వేతనాలను పెంచడం లేదని వాటర్ మెన్ సిబ్బంది ఆందోళనవ్యక్తం చేశారు. ప్రతి రోజు తమకు ఇస్తున్న 330 రూపాయల వేతనంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తమతో పాటు ఇదే కార్యాలయంలో పనిచేసే ఎలక్ట్రీషన్ సిబ్బంది కూడా తమల్లాగే చాలి చాలని జీతాలతో బతుకులు ఈడుస్తున్నామన్నారు. ఈ విషయంపై అనేక సార్లు తమ గోడును జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని వాపోయ్యారు. ఇప్పటికైనా తమ ఇబ్బందులపై స్పందించి వేతనాలను ప్రతి రోజు రూ.550లుగా నిర్ణయించాలని డిపివోకు విన్నవించారు. ఈ విషయంపై స్పందించిన డిపివో కోడుమూరు పంచాయతీ సిబ్బంది వేతనాల పెంపుపై తాను వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని హామిచ్చారు. డిపివోను కలిసిన వారిలో జి.మాధవస్వామి,ఎ.అంజాద్, ఎం.మధుసూదనరావు, శేఖర్,యు.నాగరాజు,శ్రీనివాసులు,ఈరన్న,గువ్వల శ్రీను,వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, గుంటెప్ప,మద్దిలేటి,దావుద్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ విద్యావ్యవస్థ అభివృద్ధికి విద్యాశాఖ చేయూత పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం



**ఆదోని రూరల్ మే 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మున్సి పల్ మరియు మున్సి పల్ కార్పొరేషన్ లలో హెచ్ ఎం పోస్టులు 104 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2016 శాంక్షన్ చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య ఆదోని నాయకత్వం హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, ఆదోని అధ్యక్షులు అనిల్ కుమార్ లు మాట్లాడుతూ కర్నూలు జిల్లా లో మున్సి పల్ కు ఆరు, మున్సి పల్ కార్పొరేషన్ కు ఆరు ప్రధానోపాధ్యాయుల పోష్టు లు, 99 పాఠశాల సహాయకుల పోస్టులు కార్పొరేషన్ కు, 150 పాఠశాల సహాయకుల పోష్టు లను మున్సి పాలిటీ కీ మంజూరు చేయడం వల్ల మున్సి పల్ విద్యా వ్యవస్థ కు మరలా జీవం పోశారు అని, గత 15 సంవత్సరాలుగా మున్సి పల్ విద్యావ్యవస్థలో ఒక్క పోస్ట్ కూడా మంజూరు కాలేదని తీవ్ర ఉపాధ్యాయుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న మున్సి పల్ విద్యా వ్యవస్థ కు ప్రభుత్వం నేడు జీ ఓ నెంబర్ 21 ద్వారా జీవం పోసిందని అన్నారు. మొదటి సారి ఇంత పెద్ద మొత్తంలో పోస్టులు మంజూరు చేయటం పట్ల యావత్ మున్సి పల్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు అని మున్సి పల్ విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు మున్సి పల్ ఉపాధ్యాయులందరు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జంగం బసవరాజు, బడుగు బసవరాజు, ప్రతాప్ రెడ్డి, ఆనంద్,కోటన్న, చంద్రమోళి, భాస్కర్, చంద్ర శేఖర్,అలిం సిద్ధిఖీ , రాముడు,మద్దయ్య, దస్తగిరి, లాల్ గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం



**నంద్యాల టెక్కె, 13 మే, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చదరంగం పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని రామకృష్ణ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 11సంవత్సరాలలోపు బాలబాలికలకు చదరంగం పోటీలు నిర్వహించారు. నంద్యాల చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింపజేస్తుందని తద్వారా చదువుల్లో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని దాని నుండి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసం జరుగుతుందన్నారు. డాక్టర్ రవికృష్ణ, రాజేష్ చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నిమ్మకాయల సుధాకర్, రాజేష్, సుజాత, కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

– చిన్నపిల్లల సంరక్షణాధికారి స్వప్నప్రియదర్శిని

**చాగలమర్రి, మే 13, ప్రభాతవార్త**
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా చిన్నపిల్లల సంరక్షణాధికారి స్వప్నప్రియదర్శిని అన్నారు. మంగళవారం చాగలమర్రిలోని 3వ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ హసీనా, సూపర్‌వైజర్ సుశీల ఆధ్వర్యంలో చట్టాలపై కిషోరబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ బాలికల, బాలుర హక్కుల చట్టాలు, విద్యాహక్కు చట్టాలు, పోక్సో యాక్ట్ తదితర చట్టాలపై కిషోరబాలికలకు అవగాహన కలిగించి ఇతరులను చైతన్యపరుచాలని సూచించారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలలోపు, మగపిల్లలకు 21సంవత్సరాల లోపు వివాహాలుచేస్తే చట్టరీత్యానేరమన్నారు. పోక్సో యాక్ట్ ద్వారా 7 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాలలోపు శిక్షపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయసిబ్బంది, ఆరోగ్యకార్యకర్తలు, మహిళా పోలీసులు, ఆశవర్కర్లు, కిషోరబాలికలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రంధాలయం నందు వేసవి పునర్చరన తరగతులు



**కర్నూలు విద్య, మే 13, ప్రభాతవార్తః** జిల్లా గ్రంధాలయ సంస్థ కర్నూలు వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంధాలయం నందు వేసవి పునర్చరన తరగతుల్లో భాగంగా మంగళవారం 8 గంటల నుండి 11 గంటలకు వరకు వచ్చిన 72 మంది విద్యార్థులచే డిప్యూటి లైబ్రేరియన్ వి పెద్దక్క నీతివంతమైన కథల పుస్తకాలు చదివించారు. వారికి మంచి లౌక్యం, నీతి గల కథలను బోధించారు. తదుపరి గోపాలకృష్ణ విద్యార్థులచే ఆహారం, ఆరోగ్యం గురించి బోధించారు. తదుపరి టీచర్ దామోదరం విద్యార్థులకు స్కూల్ నందు శ్రద్ధగా పాఠాలు వినడం, వాటిని ఒక పద్ధతిలో చదవడం గుర్తించుకునే విధంగా ఉపాయాలు కథల ద్వారా సైన్స్ పాఠాలు అర్థమయ్యేలా నేర్పించారు మరియు సుధీర్ రాజు మ్యాజిక్ మెలకువలు తెలిపారు. టీచర్ దామోదరం చేతులమీదుగా విద్యార్థులకు బిస్కెట్లు పంచారు. ఈకార్యక్రమం నందు డిప్యూటి లైబ్రేరియన్ వి పెద్దక్క, అసిస్టెంట్ లైబ్రేరియన్ వి గోవిందరెడ్డి, లైబ్రేరియన్ బాష తదితర సిబ్బంది ఈశ్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

– ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్



**చాగలమర్రి, మే 13, ప్రభాతవార్త :** రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మంజూరయ్యే రుణాలకోసం మైనార్టీ లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా చాగలమర్రి మండలానికి 36యూనిట్ల రుణాలు మంజూరైనట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎపి ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్‌ద్వారా అర్హత పత్రాలను సమర్పించాలని కోరారు. ఒక లక్షలోపు 12యూనిట్లు, మూడు లక్షల నుంచి 5లక్షల వరకు నాలుగుయూనిట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఆళ్లగడ్డ యూనియన్ బ్యాంకునకు 13, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చాగలమర్రి 11, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు చాగలమర్రికి 12 యూనిట్లు ప్రభుత్వం నుంచి రుణాలు ఇచ్చేందుకు ఆదేశాలు అందాయని తెలిపారు. ఈ అవకాశాన్ని మైనార్టీ లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరుతున్నారు.

# మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం జయప్రదం చేద్దాం

**ఆదోని రూరల్ మే 13 ప్రభాతవార్త :** కార్మికులకు, రైతులకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, నూతన అగ్రి మార్కెటింగ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రసాద్ పిలుపునిచ్చారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కమిటీ సమావేశం ఈరోజు రేపు అనగా మే 13, 14 తేదీలలో కర్నూలు జిల్లా ఆదోనిలో జరుగుతున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రసాద్ మాట్లాడుతూ జాతీయంగా, అంతర్జాతీయంగా మితవాద శక్తులు ఆధిపత్యం వహించి ప్రజాస్వామ్య శక్తులపై దాడులు చేస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగంపై నమ్మకం లేని బిజెపి పాలకులు రాజ్యాంగం ప్రసాదించిన కార్మిక చట్టాలపై దాడులకు పునుకున్నారని అందులో భాగంగానే 29 కార్మికుల చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు




తెస్తున్నారని విమర్శించారు. ఇవి లేబర్ కోడ్లు కావని,కార్పొరేట్ల కోడ్లని ఎద్దేవా చేశారు. కార్పొరేట్లకు కార్మికులను, రైతులను కట్టు బానిసలుగా చేయడానికి లేబర్ కోడ్లు, అగ్రి చట్టం తెస్తున్నారని కావున వాటిని తిప్పి కొట్టాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రయోజనాలను విస్మరించిన భారత పాలకులు అమెరికా ట్రంప్ కు తాబేదారులుగా వ్యవహరిస్తూ ఆడమన్నట్టు ఆడుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రేపటి సమ్మెకు కార్మిక వర్గాన్ని సమాయత్తం చేయడానికి, కేంద్రానికి వత్తాసు పలుకుతూ, అమరావతి జపంతో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రాంతాల పక్షపాత వైఖరిని వ్యతిరేకిస్తూ, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిని చేపట్టాలని ఐ ఫ్ టి యు రాష్ట్ర కమిటీ సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా నాయకులు జి.వెంకప్ప, కె ప్రసాద్ లతోపాటు 13 జిల్లాల చెందిన మరో 20 మంది ఐ.ఎఫ్.టి.యు నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ.



**ఎమ్మిగనూరు రూరల్ మే 13 ప్రభాతవార్త :** మానవత్వం చాటుకున్న పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మృతి చెందిన అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు నరసన్న, డైరెక్టర్ యు రాము ,ఎంకోబు , జై భీమ్ ఎమ్మార్పీఎస్ శవాల బుజ్జిబాబు మంగళవారం పట్టణం లో కర్నూల్ రోడ్డు నందు బీసీ స్మశాన వాటిక దగ్గర గుర్తుతెలియని అనాధ వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. అటుగా వెళుతున్న ప్రజలు గమనించి పట్టణ పోలీసులకు సమాచారం తెలపగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు. అనంతరం పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, పోలీసులు ఆధ్వర్యంలో అంత్య క్రియలు నిర్వహించారు. శవాల సత్యనందం , చిన్న పోతప్ప , సాతర్ల సల్మాన్, మల్లెపోగు అబ్రహం,,మీసాల. వినోద్ కుమార్, పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయం సబార్డినేట్ మృతి

**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:** స్తానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సబార్డినేట్(అటెండర్)గా విధులు నిర్వహిస్తున్న వాసుదేవరావు సోమవారం రాత్రి మృతి చెందారు. వాసుదేవరావు గత కొంత కాలంగా ఆనారోగ్యానికి గురి కావడంతో పగిడ్యాల మండలంలో పనిచేస్తున్న ఆయన డిప్టేషన్‌పై నందికొట్కూరులో పని చేస్తున్నారు. ఆనారోగ్యంతో ఉన్న చికిత్స పొందుతు కోలుకోలేక మృతి చెందారు. ఈయనకు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కలరు. ఈ విషయం తెలిసిన వెంటనే రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మృతదేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు.



## బాలల హక్కులు, ఫోక్సో చట్టంపై అవగాహన



**ఆళ్లగడ్డ, మే 13, ప్రభాతవార్తః** బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై బాలికలు అవగాహన కలిగి వుండాలని బాలల హక్కులను ఉల్లంగిస్తున్నవారిని అదుపు చేస్తు బాలలకు అవసరమైన రక్షణ కలి ్పంచాలని అలాగే ఫోక్సో చట్టంపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని ఆళ్లగడ్డ అర్బన్ సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ తెలిపారు. కిషోర వికాసం వేసవి శిక్షణ కార్య క్రమంలో భాగంగా మంగళవారం అర్బన్ పరిధిలోని 39వ అంగన్వాడి కేంద్రంలో 15 నుండి 18 సంవత ్సరాల బాలికలకు బాలల హక్కుల రక్షణ ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అంగవాడీ సూపర్‌వైజర్ దస్తగిరమ్మ హాజరయి బాలికల హక్కులు వాటి రక్షణ ఫోక్స ్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈకార్య క్రమంలో ఎంఎస్‌కె జయ, ఎ ఎన్ ఎం అదిలక్ష్మీ, ఆర్‌పి వెంకటలక్ష్మమ్మ ఆశలు విజయలక్ష్మి, ఉసేన్ బీ, కళావతి, మహేశ్వరీ, అంగన్‌వాడీలు శివ పుల్లమ్మ, పుల్లమ్మ, వెంకటసుబ్బమ్మ, శివమ్మ, కిషోర బాలికలు వారి తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తకాలతోపాటు వార్తాపత్రికలు చదవాలి

- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ



**పగిడ్యాల, మే 13,ప్రభాతవార్త :** విద్యార్థులు పుస్తకాలతోపాటు వార్తా పత్రికలు చదవాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో మంగళవారం వేసవి పునశ్చరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస ్తకాలతో పాటు వివిధరకాల వార్తా పత్రికలు వుంటాయన్నారు. పత్రికలను చదవడం వల్ల రాష్ట్ర, దేశములో జరిగే పరిణామాలను కూడా తెలుసుకోవచ్చన్నారు. విద్యార్థులు క్యారం బోర్డు, చెస్ , క్రికెట్ మొదలగు ఆటలు ఆడుకున్నారు. టీచర్లు కథలు, ఇంగ్లీషు గ్రామర్ బోధించారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ విద్యార్థులకు బిస్కెట్లు, చాక్‌లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జంబులాపరమేశ్వరికి పూజలు

-మొక్కులు తీర్చుకున్న భక్తులు

**రుద్రవరం, మే 13, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరం నల్లమల అటవీప్రాంత సమీపాన వెలసిన జంబు లాపరమేశ్వరిమాతకు మంగళవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకుని పూజా





కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు మాట్లాడుతూ అమ ్మవారి దర్శనానికి రావడానికి సరైన రస్తాలేకపోవడంతో దూరంగా వాహనాలను నిలిపి పొలాల గట్ల వెంట రావల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రస్తా ఉంటే అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందన్నారు. ఆలయ అభివృద్దికి తమవంతు సహాయసహకారాలు అందిస్తామని వారు తెలిపారు.

## 28న తుగ్గలి మండల సర్వసభ్య సమావేశం

**తుగ్గలి,మే 13,ప్రభాతవార్త:** ఈ నెల 28న మండల సర్వసభ్య సమావేశం ఎం.పి.పి.అధ్యక్షతన నిర్వహించబడుతుందని మండల అభివృద్ధి అధికారి విశ్మమోహన్ తెలిపారు. మంగళవారం స్తానిక కార్యాలయంలో మట్లాడుతు మండ అభివృద్ధిపై జరిగే సమావేశానికి సర్పంచులు,ప్రాదేశిక సభ్యులు,జడ్పీటిసిలు హాజరు కావాలని ఆయన కోరారు. ఇందుకు సంభంధించిన మండల అధికారులు పూర్తి సమాచారంతో హజరు కావాలని ఆయన తెలిపారు.



**మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్‌కు దరఖాస్తులు చేసుకోండి:** 2025-26 సంవత్సరానికి గాను మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేష కింద తుగ్గలి మండలానికి 14 యూనిట్లు మంజూరు అయ్యాయని ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని ఎం.పి.డి.ఓ. తెలిపారు. ఏపిజిబి జొన్నగిరికి 4 యూనిట్లు, ఏపిజిబి పెరవలికి 4యూనిట్లు, ఏపిజిబి తుగ్గలికి 3 యూనిట్లు, ఎస్‌బిఐ పెండెకల్ ఆర్ఎస్‌కు 3యూనిట్లు చొప్పున మొత్తం 14 యూనిట్లు మంజూరు అయ్యాయని మొత్తం యూనిట్ కాస్ట్ రూ.30.5 లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఏపిఓబిఎంఎంఎస్ నందు ఆన్‌లైన్ ద్వారా మైనార్టీ అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని చివరి తేదీ 25.5.2025 అని ఎంపిడిఓ తెలిపారు.

# నేడే లక్ష్మీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం



**వెలుగోడు, మే 13, ప్రభాతవార్తః** వెలుగోడు పట్టణ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ తృతీయ వార్షికోత ్సవం బుధవారం ఆలయంలో ఘనంగా నిర్వహించబడుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు బల్లాని సత్యనారాయణ తెలిపారు. ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 6.30 గంటలకు గోపూజ, కలశస్థాపన, 10 గంటలకు మూలమంత్రహోమం, శ్రీసుదర్శన నరసింహహోమం, 12 గంటలకు పూర్ణహుతి, తీర్థప్రసాదాల వితరణ, సాయం త్రం 5 గంటలకు స్వామివారి కళ్యాణం, రాత్రి 8 గంటలకు భక్తులకు భక్తతులందరు ఆలయ వార్షికోత ్సవ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కిషోర బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**పాములపాడు (రూరల్), మే 13, ప్రభాతవార్తః** కిషోర బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లలితా ప్రభావతి తెలిపారు. మంగళవారం మండలంలోని చెలిమిల్ల, లింగాల గ్రామాల్లో అంగవ్వాడీ కేంద్రాల్లో 18 సంవత ్సరాలలోపు బాలికలకు కిశోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా బాలికల హక్కులపై చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలకు జీవించి హక్కు, సంరక్షన హక్కు, నిర్ణయాల్లో భాగస్వామ్యం వహించే హక్కు వికాసం చెందే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. అంతేకాక మైనర్ బాలికలపై లైంగిక దాడులు, లైంగిక వత్తిళ్లు ఉన్నట ్లయితే రక్షణ కవచంగా బాలికలకు ఫోక్సో చట్టం ఉందన్నారు. ఫోక్సో మహిళలకు రక్షణ కవచం లాంటిందన్నారు. కిశోర బాలికలు స్వేచ్ఛాగా తమ జీవించాలని తమ హక్కులను వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా పోలీస్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి కుమారి, వెంకటేశ్వరమ్మ, తులశమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**ఆస్పరి,మే 13,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవవేర్చాలని వైఎస్సార్‌సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో ఆలూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎన్నికల ముందు సూపర్‌సిక్స్ పథకాలు పేరుతో అబద్ధాలు,కుతంత్రాలు చేసి అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్న ఇచ్చిన పథకాలు తల్లికి వందన, మహిళా ఉచిత బస్సు,అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి,అమలు చేయకుండ అబద్దాలు చెబుతు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని ఆయన తెలిపారు. కూటమి అధికారం లోకి వచ్చిన వెంటనే నగరడోణ ప్రాజెక్టు పూర్తిచేసి అభివృద్ధి చేస్తామని దానికి ఇంత వరకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని, ఆలూరు ప్రాంతాన్ని అంధకారంలోకి నెట్టిన వ్యక్తి చంద్రబాబేనని ఆయన విమర్శించారు.రాబోయే రోజులలో ప్రజలే కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. లూరు అభివృద్ధి చెందాలంటే వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తోనే సాధ్యమని, ఎమ్మెల్యే విరుపాక్షి సహకారంతో అభివృద్ధి వైపు నడుస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు రేవుల ప్రకాష్‌యాదవ్, వాల్మీకి రంగప్ప, హరి, బంగారం పాల్గొన్నారు.

# పేరూరు గ్రామసచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



**రుద్రవరం, మే 13, ప్రభాతవార్త** మండలంలోని పేరూరు గ్రామసచివాలయాన్ని మంగళవారం తనిఖీ చేసినట్లు ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిబ్బందితో సమావేశం నిర్వహించి మనమిత్రక్యా ంపెయిన్ సర్వే, వర్క్‌ఫ్రంహోం, హౌస్ ఓల్డ్ జియోట్యాగింగ్ సర్వే, ఆధార్ లేని పిల్లల వివరాలు, ఎన్‌పిసిఐ ఖాతాలపై టేకెన్ రిపోర్ట్, వాహనమిత్రలకు ఆధార్ సీడింగ్, పిజిఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, డైలీ అటెండెన్స్ తదితర సర్వేలపై వివరాలు తెలుసుకున్నామన్నారు. అలాగే సిబ్బందికి సూచనలు, సలహాలు అందించామన్నారు. అలాగే ఈ శ్రమ రిజిస్ట్రేషన్ క్యాంపును తనిఖీ చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.

## కోళ్ళబావాపురం వద్ద భారీగా బెల్లం ఊట ధ్వంసం

**నందికొట్కూరు,మే 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోళ్ళబావాపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో నాటు సారా తయేరు చేసేందుకు భారీగా సిద్ధం చేసిన బెల్లం ఊటను ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులు చేసి ధ్వంసం చేశారు. మంగళవారం రాబడిన సమాచారం మేరకు ప్రోహిబిసన్ అండ్ ఎక్సైజ్‌శాఖ ఎస్సై భాష్యం శ్రీనువాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఊటను పట్టుకొని ధ్వంసం చేసి గ్రామ నివాసి ఎరుకల సుధాకర్‌పై కేసు నమోదు చేసినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కాని స్టేబుళ్ళు శంకర్‌నాయక్, పద్మనాభం, సిబ్బంది శివన్న, మధుప్రసాద్, రమిజాబీ పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి సహకారం

-రూ.25,116 విరాళం

**రుద్రవరం, మే 13, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన దొర్నిపాడు సమీపంలోని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన శ్రీదొర్నిచెంచులక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి, జీర్ణోద్దరణకు గతంలో రు ద్రవరంలో ఉండి ప్రస్తుతం చిత్తూరులో ఉన్న హరేరామయ్య మంగళవారం రూ.25,116 విరాళాన్ని అందించారు.ఈసందర్భంగా దాతను సత్కరించారు. స్టాంప్‌రైటర్ ఈడిగకానాలనరసింహులు, గాంధీ, బండ్లశ్రీను, రుద్దిరెడ్డినరసింహ, పూజారి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 14రోజులు జైలుశిక్ష

**రుద్రవరం, మే 13, ప్రభాతవార్త** రుద్రవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన చిన్నకంబలూరు గ్రామానికి చెందిన బత్తలూరుసంజీవరాయుడును మంగళవారం కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. ఈకేసులో ఆళ్లగడ్డ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సంజీవరాయుడుకు 14రోజులు జైలుశిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించారు.

# కోడుమూరుకు దక్కని నామినేటెడ్ పదవులు

**- టీడీపీ ఆవిర్భావం నుంచి పనిచేసినా గుర్తింపు లేదు..!**
**- త్యాగం చేసినా .. దక్కని అధినేత ఆశీస్సులు ..!**
**- శ్రేణుల్లో నెలకొన్న అసంతృప్తి**



**కోడుమూరు,మే 13, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు పలు విడతలుగా ప్రకటించిన నామినేటెడ్ పదవుల ప్రక్రియల్లో ఇంత వరకు ఆ విడతల ప్రకటనలల్లో కోడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నామినేటెడ్ పదవులు దక్కలేదు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేసిన నేతలు,నాయకుల పేర్లు ఆ జాబితాల్లో ఊస్సేలేక పోవడంతో క్యాడర్‌ను నిరుత్సాహాన్ని మిగిల్చిందనే చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా కోడుమూరు అసెంబ్లీ స్థానంపై గత 40 ఏళ్ల పాటు పసుపు జెండాకు ప్రాతినిధ్యం లేదన్న విషయం తెలిసిందే. అలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న టీడీపీకి గత ఎన్నికల్లో క్యాడర్ అంతా ఒకే తాటిపై నిల్చి పార్టీకి పూర్వవైభవంను తీసుకొచ్చి కోడుమూరులో టీడీపీ పాగ వేసిందనే చెప్పాలి. ఆ రోజున ఈ ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇక్కడికి వచ్చిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో టీడీపీని గెలిపించండి .. మీరు చేసిన కష్టాన్ని, త్యాగాలను పార్టీ మరువదు అందరికీ న్యాయం చేస్తుందని నమ్మబలికిన విషయం విదితమే. ఈ మేరకు అధినేత ఇచ్చిన పిలుపుతో రాష్ట్రం అంతటా తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం సిద్ధించికోగలిగిందనే చెప్పాలి. ఇలా రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వ ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ శ్రేణులకు ఇచ్చిన మాట ప్రకారంగా నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఇలా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలల్లో ఉన్న టీడీపీ నేతలకు రాష్ట్ర ్ట్రం,జిల్లా స్థాయిలో ఉండే నామినేటెడ్ పదవుల ఎంపిక దాదాపుగా పూర్తికావచ్చిందనే చెప్పాలి. ఇవే గాక వివిధ సామాజిక వర్గాల కార్పోరేషన్ల చైర్మన్ల ఎంపిక కార్యక్రమాలు కూడా పూర్తి చేశారనే తెలుస్తోంది. ఇక మిగిలిన కొద్ది పాటి నామినేటెడ్ పదవులు కూడా కోడుమూరు నియోజవర్గంకు దక్కే పరిస్థితులు లేవనే విషయం దరిదాపుగా తెలిపోయిందనే విషయం స్పష్టమైందనే చెప్పాలి. దీంతో నామినేటెడ్ పదవుల కోసం ఎంతో కాలం నుంచి ఎదురు చూసిన శ్రేణుల ఆశలు అడియాశలయ్యావనే తెలుస్తోంది.

త్యాగం చేసిన నేతల పరిస్థితి ఏంటి ..? ః కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో ఎంతో కాలంగా పనిచేస్తూ సినియర్‌గా ఉంటూ ఎన్నికల సమయంలో టిక్కెట్లను ఆశించిన నేతలు చివరి సమయంలో అధినేత మాటకు వారి శ్రమను పక్కన బెట్టి త్యాగం చేసిన నేతల పరిస్థితి ఏంటని వారి క్యాడర్ రాష్ట్ర టీడీపీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తోంది. గత ఎని ్నకలల్లో టీడీపీ అధిష్టానం తననే గుర్తించి టిక్కెట్ ఇస్తుందనే ఆశతో ఎదురు చూసినా .. చివరి క్షణంలో వారి భవిష్యత్‌ను పన్నంగా పెట్టి అధినేత చంద్రబాబు నాయుడు మాటకు వారి ఆశయాన్ని అడియాశలు చేసుకొని పోటీ నుంచి సై..డై... పోయిన నేతలకు ఇప్పటి వరకు నామినేటెడ్ పదవులు అలంకరించ లేక పోయ్యారని టీడీపీ శ్రేణుల్లో అసంతృప్తి నెలకొంది. అలాగే ఇదే నియోజకవర్గంలోనే దేశ రాజకీయాలను శాసించే కుటుంబానికి చెందిన మహిళా నేత గత ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలోని ఆలూరు అసెంబ్లీ స్థానంను ఆశించిన విషయం తెలిసిందే. అక్కడ .. కూడా అధినేత మాటకు కట్టుబడి ఐదేళ్ల శ్రమను త్యాగం చేసిన వారికి కూడా ... నేడు ప్రకటిస్తున్న నామినేటెడ్ పదవుల ఎంపికల్లో గుర్తింపు లభించక పోవడంతో వారి క్యాడర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఎమైన కోడుమూరు అసెంబ్లీ గడ్డపై సుధీర్ఘ కాలం తరువాత ఇక్కడ పచ్చ జెండా ఎగిరిందనే సంబరం చేసుకోవడం తప్పా ఆ జోష్ నేడు ఇక్కడున్న టీడీపీ శ్రేణుల్లో కనిపించడం లేదనే విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది. అంతే గాక ఎంతో కాలం నుంచి పార్టీ కోసం ఎంతో శ్రమించి పని చేసినా.. ఆ శ్రమకు తగ్గ గుర్తింపును తామంతా పొందలేక పోతున్నామనే నిరాశ .. వారిలో కొట్టుచ్చినట్లు కనపడుతోంది.

# మండల సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తాం

**వెలుగోడు, మే 13, ప్రభాతవార్తః** మండల సర్వసభ్య సమావేశానికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గైర్హాజరైన అధికారులపై చర్యలకు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్‌లు అన్నారు. బుధవారం వెలుగోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లాలం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి బ్రహ్మం నాయక్ మాట్లాడుతూ మండలానికి ప్రభుత్వ పాఠశాలలకు వందశాతం నోటుబుక్కులు, 60 టెక్స్‌బుక్కులు, ఎమ్మార్సీ కార్యాలయానికి చేరాయన్నారు. మిగిలిన టెక్స్‌బుక్స్ త్వరలో వస్తాయన్నారు. ప్రతి గ్రామంలో ఒక మోడల్ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 4,725 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారు. ఇక మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఉన్నత పాఠశాలలుగా ప్రభుత్వం మార్చిందన్నారు. మండల విద్యుత్ ఏఈ రవీంద్రనాద్ మాట్లాడుతూ గత సమావేశంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించామన్నారు. ఇంకా ఏమైనా సమస్య లుంటే తమ దృష్టికి వస్తే పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. ప్రభుత ్వ వైద్యాధికారి మాట్లాడుతూ తమ వైద్యశాలలో గుండెపోటుతో వచ్చినవారికి ఈసిజి తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైనచో రూ.40 వేలు విలువచేసే ఇంక్షన్ ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. హాజరయిన మండలస్థాయి అధికారులు తమ శాఖల నివేదికను సభ్యులకు వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలస్థాయి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులుకూడ పూర్తిస్థాయిలో మండల సమావేశానికి హాజరయి మ ండల అభివృద్ధి కోసం కృషిచేయాలన్నారు. మండల సహాయధికారులు గత సమావేశంలో వారి శాఖకు వచ్చిన ఫిర్యాదుల్లో ఎంతవరకు పరిష్కరించారు. పూర్తిసమాచారంతో రావాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఏవో నరసింహారెడ్డి, యుఆర్డీ మండలస్థాయి అధికారులు, సర్పంచ్ వేల్పుల జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**అవుకు, మే 13, ప్రభాతవార్తః** అవుకు మండలంలోని మెట్టుపల్లె గ్రామం వద్ద మంగళవారం ఉదయం లారీ-బైక్ ఢీకొన్నాయి. అవుకు గ్రామానికి చెందిన రసూల్ నాయక్ తమ జీవన అధారం కోసం అవుకు నుండి మెట్టుపల్లె టన్నెల్‌లోకి వెళ్తున్న మార్గమధ్యలో మొక్కజొన్న లోడ్‌తో వెళ్తున ్న లారీ ఢీకొనడం జరిగింది. రసూల్ నాయక్ (60) అక్కడికక్కడే మృతి చెందారు అతివేగంగా రావడం వల్ల రోడ్డు ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న అవుకు ఎస్ఐ రాజారెడ్డి ఘటనస్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి కుటుంబ సభ్యులు జనార్థన్ నాయక్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజారెడ్డి కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఉర్దూ యూనివర్శిటి యూజీ, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సి సెమిస్టర్ ఫలితాలు విడుదల



**కర్నూలు విద్య, మే 13, ప్రభాతవార్తః** డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటిలో గత ఏప్రిల్ నెలలో జరిగిన యూజీ నాల్గవ సెమిస్టర్ బిఏ ఎకనామిక్స్, బికాం ఇంటిగ్రేటెడ్ ఎం ఎస్సి జువాలజి 6వ సెమిస్టర్ బిఏ, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్ 8వ సెమిస్టర్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ బాటనీ, జువాలజీ పరీక్ష ఫలితాలను మంగళవారం ఇంచార్జీ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పిఎస్ షావలిఖాన్ మరియు రిజిష్ట ్రార్ ప్రొఫెసర్ లోక్‌నాథ్ విడుదల చేశారు. విద్యార్థులు తమ ఫలితాలను యూనివర్శిటి వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్‌ః// ఎహెచ్‌యుయుకె. ఏసీ.ఇన్/ నుండి పొందగలరని వారు తెలిపారు. ఫలితాల విడుదలకు కృషిచేసిన ఎగ్జామినేషన్ విభాగం సిబ్బందిని వారు అభినందించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.ఎస్ మహబూబ్ బాషా, ఎగ్జామినేషన్ విభాగం సైన్స్ కో-ఆర్డినేటర్ డా.నబియా సుల్తానా, ఆర్ట్స్ కో-ఆర్డినేటర్ డా.బి వెంకటప్ప, సిబ్బంది మురళీ తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మను దర్శించుకున్న భూమాకిషోర్‌రెడ్డి

**రుద్రవరం రూరల్, మే13, ప్రభాతవార్త;** మండలంలోని ముత్తలూరు గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన నల్లవాగుపల్లె గ్రామంలో ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు మారెమ్మ జాతర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ వైసీపీ నాయకుడు భూమా కిషోర్‌రెడ్డి నల్లవాగుపల్లె గ్రామానికి చేరుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల చెక్కు



**కర్నూలు అర్బన్ మే 13, ప్రభాతవార్తః** నెరవాడ గ్రామానికి చెందిన టిడిపి నేత పుసులూరు వెంకటరమణ (21) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈవిష యం తెలుసుకున్న టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి రూ.5 లక్షల భీమా చెక్కును వెంకటరమణ కుటుంబ సభ్యులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు జాఫర్, ఐటిడిపి తిమ్మప్ప, మహమ్మద్, దల్లికాంత మోహన్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడిపై ఎస్‌సిఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు

**కోవెలకుంట్ల, మే 13, ప్రభాతవార్త :** మండలపరిధిలోని జోలదరాశి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్‌పర్సన్, వైకాపా నాయకుడైన శంకరరెడ్డిపై ఎస్‌సిఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు కోవెలకుంట ్ల ఎస్ఐ మల్లికార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. జొలదరాశి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ శంకరరెడ్డికి శనగలు విక్రయించిందన్నారు. శనగల డబ్బులను చెల్లించమని అడుగగా నీకు డబ్బులు బాకీ లేను అంటూ కులం పేరుతో దూషించారనే ఫిర్యాదుమేరకు సోమవారం రాత్రి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# ఫారం పాండ్స్ లక్ష్యాలను పూర్తి చేయాలి..

**- 150 ఎకరాల్లో హార్టికల్చర్ పనులు.. : డ్వామా పీడి వెంకటరమణయ్య..**



**కోసిగి, మే 13, ప్రభాతవార్త** జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన ఫారంపాండ్స్ లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రతి ఉపాధి ఉద్యోగి కృషిచేయాలని జిల్లా డ్వామా పిడి వెంకటరమణయ్య అన్నారు.. మంగళ వారం కోసిగిలోని ఉపాధి పనులను పీడి పరిశీలించి ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్‌లతో,మేటీలతో సమావేశం ఏర్పాటు చేసారు..కోసిగి ఏపిడి ఖాలిక్ సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీ వెంకటరమణయ్య మాట్లాడుతూ ప్రతిగ్రామ పరిధిలో ఫారంపాండ్స్‌ను ఏర్పాటు చేసేలా ఉపాధి కూలీలతో పనులు చేసి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు.. అలాగే ఈ వేసవికాలంలో పొలాల్లో పనులు ఉండవు కావున పొలాలకు సంబందించిన వంకల్లో పూడికతీత పనులను చేపట్టి వర్షాకాలానికి వంకలను రైతులకు సిద్ధం చేయాలని సూచించారు.. ఇక కోసిగి మండలానికి ప్రభుత్వం నిర్దేశించిన హార్టికల్చర్ పనులకు సంబందించి మొత్తం 150 ఎకరాలను కేటాయించడంజరిగిందని వాటికి సంబందించి వెంటనే పనులకు చేపట్టి ఉపాధి కూలీలకు పనులు కల్పిం చాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఆదోని ఏపిడి లోకేష్,కోసిగి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇంచార్జీ ఏపిడి ఖాలీక్ తదితరులు పాల్గొన్నా న్నరు..

## బాట సుంకులమ్మకు పూజా కార్యక్రమం



**కర్నూలు అర్బన్ మే 13, ప్రభాతవార్తః** బాట సుంకులమ్మకు పూజా కార్య క్రమం నిర్వహించిన అక్కిమి హనుమంతరెడ్డి గుత్తి సమీపంలో ఉన్న కరిడి కొండ బాట సుంకులమ్మకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించిన కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతరెడ్డి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని ఉమా మహేశ్వరమ్మలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా కాటసాని దంపతులకు, కార్యక్రమానికి వచ్చిన అందరికి అక్కిమి హనుమంతరెడ్డి కృతజ ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ దగ్గర పడుతున్నా రైతులకు అందని భరోసా

**- కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం**
**- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి**



**దేవనకొండ, మే13, ప్రభాతవార్త;** ఖరీఫ్ సీజన్ దగ్గర పడుతున్నా రైతులకు అన్నదాత సుఖీభవ అందడంలేదని, కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమ య్యిందని వైఎస్సా ర్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున రైతులు ఖరీఫ్ సీజన్‌కు సన్నద్ధమవుతున్నా రన్నారు. రైతులకు సకాలం లో అన్నదాత షుఖీభవ నగదును అందించి ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## చిన్న కడుబూరులో హోరాహోరీగా ఎద్దుల గిరిక పోటీలు..!

**: పోటీలను ప్రారంభించిన టిడిపి నేత రమాకాంత్ రెడ్డి**



**పెద్దకడబూరు మే 13 ప్రభాతవార్త;** మండల పరిధిలో చిన్నకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ఎద్దుల గిరిక పోటీలు జరిగాయి ఈ పోటీలను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రథోత్సవ సందర్భంగా రైతులు సంబరాలు చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని ఎద్దుల బల ప్రదర్శన పోటీలో రైతులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని పోటీల్లో ఎలాంటి గొడవలు తవ లేకుండా కలిసికట్టుగా ఐక్యంగా జరుపుకోవాలని అన్నారు ప్రతి గ్రామంలో పండగలు జాతర్ల సమయంలో ఇలాంటి ఎద్దుల సంబరాలు జరుపుకుంటే చాలా మంచిదన్నారు గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కింద 15,000 రెండో బహుమతి కింద 10,000 మూడో బహుమతి కింద ఎనిమిది వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు పోటీలను ఏర్పాటు చేసిన ఆర్గనైజర్లను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున మీసేవ ఆంజనేయులు ఎంజి నరసన్న కలగట్ల లక్ష్మన్న కల్లు లక్ష్మన్న గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## భూ రీ సర్వే పనులు పరిశీలించిసబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

**ఎమ్మిగనూరు రూరల్ మే 13 ప్రభాతవార్తః** భూ రీ సర్వే పనుల పగడ్బందీగా తనీకి చేసిన సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ మంగళవారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కోటేకల్ గ్రామంలో రీ సర్వే పనులు వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి రైతులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అర్థమయ్యే విధంగా చెప్పాలని అధికారులకు ఆయన సూచించారు. అనంతరం గ్రామ సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషా ఫణి , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీనివాస రాజు, భూ రీ సర్వే ఉప తహసిల్దార్ జ్యోతిర్మియా , సర్వేయర్లు సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు .



## కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి

**- కర్నూలు జిల్లా ఐసీడీఎస్ పీడీ నిర్మల**
**- బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిలుపు**



**దేవనకొండ, మే13, ప్రభాతవార్త;** కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కర్నూలు జిల్లా ఐసీడీఎస్ పీడీ నిర్మల సూచించారు. ఈ మేరకు మంగళవారం దేవనకొండలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో కిశోర బాలికలతో ఆమె సమావేశమై మాట్లాడారు. కిశోర బాలికలు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. చట్టాలపై, హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోక్సో చట్టం గురించి, పోషకాల గురించి, బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ మద్దమ్మ, సూపర్‌వైజర్‌లు శివలింగమ్మ, షాహినా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, సిబ్బంది, ఏపీఎం నరసన్న తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం



**బనగానపల్లె, మే 13, ప్రభాతవార్తః** ప్లాస్టిక్ మానవ మనుగడకే ప్రమాదమని భావించి ఎంతో గొప్పసంకల్పంతో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని భావించి బనగానపల్లె పట్టణ ప్రజలు నా కుటుంబ సభ్యులుగా సంకల్పించి బనగానపల్లె అనే నినాదంతో రాష్ట్ర రోడ్లభవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి సతీమణి, బీసీ ఇందిరారెడ్డి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే బనగానపల్లె పట్టణంలోని వ్యాపారస్థులు మాత్రం తమకు ఆదాయమే ముఖ్యమని ప్రజల అనారోగ్యమే తమ సంకల్పమని భావించి యద్దేచ్ఛగా ప్లాస్టిక్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. దీనిపై తక్షణమే సంబంధిత అధికారులు ముమ్మరంగా చర్యలు తీసుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి ప్లాస్టిక్ అంతంచేసి ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన అవశ్యకత ప్రభుత్వ అధికారులపై ఉందని ప్రజలు గుర్తుకుచేస్తున్నారు. ప్లాస్టిక్ భూమిలో ఇమడలేక పర్యావరణం దెబ్బతిని ప్రజల తీవ్ర అనారోగ్యాపాలవుతున్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడినందుకు జరిమాన



**బనగానపల్లె, మే 13, ప్రభాతవార్తః** పట్టణంలోని ప్లాస్టి ్టక్ నిషేదంలో భాగంగా ఈవో, డిప్యూటి ఎంపీడిఓ బొమ్మిరెడ్డి సతీష్‌కుమార్‌రెడ్డి ఆర్టీసి బస్టాండ్ సమీపంలో గోల్డన్ బేకరి స్వీట్స్ షాపు వారు ప్లాస్టిక్ కవర్ల ద్వారా వ్యాపారం నిర్వహిస్తుండగా షాపు వారికి రూ.5 వేలు జరిమాన విధించి గ్రామ పంచాయితీ నిధులకు జమచేయడం జరిగింది. అదేవిధంగా పట్టణంలో వ్యాపారం నందు ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే తప్పకుండా జరిమాన విధించబడునని గ్రామ పంచాయితీ డిప్యూటి ఎంపీడిఓ సతీష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. ఆయన వెంట గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామానికి వెళ్లే రహదారంతా గుంతలమయం...

**- రహదారి వెంట అడుగడుగునా గుంతలే...**



**నంద్యాల టెక్కె, 13 మే, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రామం ఆదర్శంగా నిలిచింది. కాని ఆగ్రామానికి వెళ్లాలంటే మాత్రం గుంతలతో ఉన్న రోడ్డు మీద ప్రయాణించాల్సిందే. దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శ గ్రామంగా నిలిచిన ఆగ్రామమే నంద్యాల మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామం.పాండురంగాపురం గ్రామ ప్రజలు గ్రామంలో చక్కటి సిమెంట్ రహదారులు ఏర్పాటు చేసుకున్నారు. కాని ఆ గ్రామానికి వెళ్లాలంటే మాత్రం గుంతల రహదారిపై ప్రయాణించాల్సిందే. చాపిరేవుల నుండి పాండురంగాపురం గ్రామానికి వెళ్లడానికి కిలోమీటరు పైబడి మాత్రమే. కాని అడుగడుగునా రహదారి మధ్య గుంతలు ఉండడంతో కొద్ది దూరంలో ఉన్న పాండురంగాపురం గ్రామానికి వెళ్లాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లేని రహదారులుగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటి పాండురంగాపురం గ్రామానికి వెళ్లే రహదారి మాత్రం గుంతలు, గతుకులతో ఉండిపోయింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 14 రోజుల జైలు శిక్ష...

**- రూ.2 వేలు జరిమానా**



**రుద్రవరం రూరల్, మే13, ప్రభాతవార్త;** ఒక వ్యక్తి మద్యం సేవించి ప్రయాణ ిస్తుండగా సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు రుద్ర వరం ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. మండలంలోని చిన్నకంబలూరు గ్రామానికి చెందిన బత్తలూరు సంజీవరాయుడు అనే వ్యక్తి మద్యం సేవించడంతో అతడిపై కేసు నమోదు చేసి ఆళ్లగడ్డ కోర్టులో హాజరు పరిచామన్నారు. జడ్జి ఆదేశాల మేరకు 14 రోజులపాటు జైలుశిక్ష, రూ.2 వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## కిషోరవికాసంపై అవగాహన

**వెల్దుర్తి,మే13,ప్రభాతవార్త** వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రామళ్లకోట సెక్టార్ పుల్లగుమ్మి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల్లో కిషోరవికాసం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.సిడిపిఓ లూక్,సైపర్‌వైజర్ శ్రీదేవిల ఆధ్వర్యంలో బాలలహక్కులు,రక్షణచట్టం గురించి వివరించారు. బాలకార్మికవ్యవస్థ రూపుమాపాలంటే బాలబాలికలంతా పనులకు వెళ్లకుండా చదువుకోవాలని చదువు ద్వార సంస్కారం, సమాజం,సమాజంలో జరుగుతున్నటువంటి మంచి చెడులను గ్రహించి మంచిని స్వీకరించాలన్నారు.ఆడపిల్లలు ఆపదలో ఉంటే1098 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.దిశ చట్టానికి సంబంధించిన యాప్ ప్రతి కిశోరబాలిక వారి మొబైల్‌ఫోన్‌లలో యాప్ ఎక్కించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సులోచన,ఆదిలక్ష్మీ,శిరీష,గ్రామంలోని కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

